

వనం..మనం.. మనఊరి కోసం

RNI/APTEL/26/A3829

ప్రభ మనం

TELUGU DAILY తెలుగు డైలీ

Gmail: prabhamanam@gmail.com



విలేకరులు కావలెను.

WANTED... WANTED...

ఆంధ్ర, తెలంగాణ నుండి వెలువడుతున్న తెలుగు జాతీయ దినపత్రిక ప్రభ మనం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్స్, ఆర్సీ ఇంచార్జీలు, సీసీ ఇంచార్జీలు మరియు మండల విలేకరులు కావలెను.

ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.

ఎడిటర్: వి. లింగమూర్తి


9000367833, 8074937223



కర్నూలు : ఎడిటర్ - వడ్డే లింగమూర్తి | సంపుటి : 1 సంచిక : 33 | పేజీలు : 4 వెల రూ./-4 | email: prabhamanam@gmail.com | ఆదివారం 21-06-2026


## 'పాక్‌లో మీడియా స్వేచ్ఛ లేదు'.. కుండబద్దలు కొట్టిన అమెరికా!

- ఇరాన్‌తో ఒప్పందం విషయంలో గందరగోళం
- అమెరికా తరఫోలో పాక్‌లో మీడియా స్వేచ్ఛ లేదన్న వాన్స్
- అందుకే ఒప్పంద వివరాలు త్వరగా వెల్లడి కాలేదని వ్యాఖ్య
- ఒప్పందం కుదర్చడం తమ ఘనతగా చెప్పుకొంటున్న పాక్
- వాన్స్ వ్యాఖ్యలతో పాక్‌కు ఇబ్బందికర పరిస్థితి



అమెరికా-ఇరాన్ శాంతి ఒప్పందం విషయంలో పాకిస్థాన్‌కు మరోసారి ఇబ్బందికర పరిస్థితి ఎదురైంది. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ చేసిన వ్యాఖ్యలు ఇస్లామాబాద్‌ను ఇరకాటంలోకి నెట్టాయి. ఒప్పంద వివరాల విడుదల ఆలస్యంపై స్పందించిన ఆయన పాకిస్థాన్‌లో అమెరికా తరఫో - మిగతా 2 లో

## ప్రపంచం ముందు పాక్ పరువు తీస్తున్న 'సొంత రిపోర్టు కార్డ్'!

- పాక్ పాలనపై సొంత మీడియా విమర్శలు
- మరోవైపు అమెరికా, ఈయూ ఆందోళన
- తెరపైకి మానవ హక్కుల ఉల్లంఘనలు
- యువతలో పెరుగుతున్న అసంతృప్తి
- అవినీతి వల్ల భారీ ఆర్థిక నష్టం అంటున్న స్థానిక మీడియా



పాకిస్థాన్‌లో పాలనా వైఫల్యాలు ఇప్పుడు దేశీయ రాజకీయాలకే పరిమితం కావడం లేదు. అవి అంతర్జాతీయ స్థాయిలో కూడా ఆ దేశ ప్రతిష్ఠపై ప్రభావం చూపుతున్నాయి. మానవ హక్కులు, కార్మిక హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య వ్యవస్థ, - మిగతా 2 లో

## క్రిమినల్స్‌కు కులం లేదు వైసీపీ గూండాలను తొక్కి నార తీస్తా

పవన్ కల్యాణ్ స్ట్రాంగ్ వార్నింగ్



- క్రిమినల్‌కు కులం, మతం, ప్రాంతం ఉండవని స్పష్టం చేసిన పవన్
- వైసీపీ రౌడీ మూకలు, గుండాల పిచ్చి వేషాలు తమ వద్ద చెల్లవని తీవ్ర హెచ్చరిక
- శాంతిభద్రతల విషయంలో పోలీసుల విధుల్లో జోక్యం చేసుకోనని హామీ
- తప్పుడు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను ఉపేక్షించవద్దని అధికారులకు సూచన
- నేరాలకు వ్యతిరేకంగా పౌరులు ఏకమై పోరాడాలని పిలుపునిచ్చిన డిప్యూటీ సీఎం

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని, నేరస్తులకు కులం, - మిగతా 2 లో

## మన సంస్కృతి వల్లే భారత్‌కు విశ్వగురు స్థానం



- ఉండవల్లి గుహల వద్ద బాబా రాందేవ్‌తో కలిసి యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు
- భారత సంస్కృతి, విలువలే దేశానికి విశ్వగురు స్థానాన్ని అందించాయని వ్యాఖ్య
- టెక్నాలజీకి యోగా వంటివి జోడించి, ఏపీని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతామని వెల్లడి
- ప్రకృతి వ్యవసాయం, సంజీవని ప్రాజెక్టులతో ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని స్పష్టీకరణ
- అమరావతిని కాలుష్య రహిత, నివాస యోగ్య నగరంగా నిర్మిస్తామని పునరుద్ఘాటన

మన మహోన్నత సంస్కృతి, విలువల వల్లే భారతదేశం ప్రపంచానికి విశ్వగురువుగా నిలిచిందని - మిగతా 2 లో

## చిన్నారులతో కలిసి రాగి జావ

# తాగిన సీఎం చంద్రబాబు

- లింగంగుంట్ల అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన సీఎం చంద్రబాబు
- చిన్నారులతో కలిసి నేలపై కూర్చుని రాగి జావ సేవించిన ముఖ్యమంత్రి
- అన్నదాత సుఖీభవ కింద రైతుల ఖాతాల్లోకి రూ.3,125 కోట్లు జమ
- రాష్ట్రంలోని 44,346 అంగన్‌వాడీలకు ఇండక్షన్ స్టవ్‌ల పంపిణీ ప్రారంభం
- ప్రకృతి సేద్యంపై రైతులతో ముఖాముఖి నిర్వహించనున్న సీఎం



2లో

ముఖ్యమంత్రి చంద్రబాబు చిన్నారులతో కలిసిపోయారు. వారితో పాటే నేలపై కూర్చుని రాగి జావ తాగారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం నాడు

# 'కొన్నిసార్లు బుర్ర ఉపయోగించి శాంతించాలి'

ఇజ్రాయెల్‌కు ట్రంప్ హెచ్చరిక!


- హిజ్బుల్లాతో కాల్పుల విరమణకు అంగీకరించాలని ఇజ్రాయెల్‌పై ట్రంప్ ఒత్తిడి
- ఖతార్, ఇరాన్ దేశాల మధ్యవర్తిత్వంతో అమల్లోకి వచ్చిన తాత్కాలిక సంధి
- అమెరికా-ఇరాన్ దౌత్య ఒప్పందాన్ని కాపాడుకునేందుకు వైట్ హౌస్ చర్యలు
- దాడులు ఆపినప్పటికీ దక్షిణ లెబనాన్ బఫర్ జోన్‌లోనే ఇజ్రాయెల్ రక్షణ దళాలు



2లో

పశ్చిమాసియాలో శాంతి పునరుద్ధరణ, అమెరికా-ఇరాన్ దేశాల మధ్య జరుగుతున్న కీలక దౌత్య చర్చలను కాపాడుకునేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నేరుగా రంగంలోకి దిగారు. లెబనాన్

## పీఎం కిసాన్ 23వ విడత నిధులను విడుదల చేసిన ప్రధాని మోదీ



- 9.44 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి రూ. 18,880 కోట్లు జమ
- ప్రతి లబ్ధిదారునికి రూ. 2,000 చొప్పున ఆర్థిక సాయం
- పశ్చిమ బెంగాల్‌లోని తారకేశ్వర్ నుంచి నిధుల బదిలీ కార్యక్రమం

ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్) పథకంలో భాగంగా 23వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం విడుదల చేశారు. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లా తారకేశ్వర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన బటన్ నొక్కి, ఈ నిధులను నేరుగా రైతుల ఖాతాల్లోకి బదిలీ చేశారు. ఈ విడత - మిగతా 2 లో

## రేపే నీట్ రీ ఎగ్జామ్.. మాక్ డ్రిల్ నిర్వహించిన ఎన్‌టీఏ



- పేపర్ లీక్ వివాదం తర్వాత రేపు నీట్ రీ-ఎగ్జామ్
- దేశవ్యాప్తంగా 22.79 లక్షల మంది విద్యార్థులు హాజరు
- పరీక్షా కేంద్రాల వద్ద కనీవినీ ఎరుగని భద్రతా ఏర్పాట్లు
- పరీక్ష నిర్వహణకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్
- పేపర్ లీక్ ఘటనపై కొనసాగుతున్న సీబీఐ విచారణ

జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్)లో గతంలో తలెత్తిన సమస్యలు పునరావృతం కాకుండా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) పటిష్ఠ చర్యలు చేపట్టింది. - మిగతా 2 లో

## నిరాహార దీక్ష చేస్తా

కాంగ్రెస్ ప్రభుత్వానికి కవిత వార్నింగ్



- సింగరేణి బాయిబాట కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి జిల్లాలోని గనిని సందర్శించిన కవిత
- మెడికల్ అన్‌ఫిట్ కోసం దరఖాస్తు చేసుకున్న 1200 మంది వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్
- ఉద్యోగాలు ఇవ్వకపోతే జులై 20 నుంచి నిరాహార దీక్షకు కూర్చుంటానని హెచ్చరిక

సింగరేణి 'బాయిబాట' కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత - మిగతా 2 లో

## యోగా ఒక మతానికి పరిమితం కాదు



- అలా చూడటం మూర్ఖత్వం: వెంకయ్య నాయుడు
- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ వేదికగా యోగా ఉత్సవాలు
- ప్రపంచానికి భారత్ అందించిన గొప్ప కానుక యోగా అన్న వెంకయ్య నాయుడు
- మనిషిని సమగ్ర మనిషిగా మార్చే అద్భుత సాధనం యోగా అని వ్యాఖ్య

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్ వేదికగా - మిగతా 2 లో

# మెట్రో పెండింగ్ సమస్యలు

- కిషన్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ
- రైల్వే మంత్రితో భేటీకి ఏర్పాట్లు చేయాలని కిషన్ రెడ్డికి విజ్ఞప్తి
- అధికారులు, పత్రాలతో సమావేశానికి హాజరవుతానని వెల్లడి
- జూన్ 22, 23 తేదీల్లో ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్న ముఖ్యమంత్రి



2లో

హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించిన పెండింగ్ అంశాల పరిష్కారంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని

## మన సంస్కృతి వల్లే భారత్‌కు విశ్వగురు స్థానం

మొదటిపేజీ తరువాయి - ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ వారసత్వాన్ని కాపాడుకుని, భవిష్యత్ తరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు. 'యోగాంధ్ర' కార్యక్రమంలో భాగంగా శనివారం ఉండవల్లి గుహల వద్ద యోగా గురు బాబా రాందేవ్ నిర్వహించిన యోగా సాధన కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. యోగాంధ్ర లోగోతో ఉన్న చొక్కా ధరించి, రాందేవ్ ప్రదర్శించిన పలు యోగాసనాలను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా రాందేవ్ బాబా.. చక్రాసనం, వృశ్చికాసనం, మయూరాసనం వంటి కఠినమైన ఆసనాలను ప్రదర్శించి, వాటి ప్రాముఖ్యతను ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ, "బాబా రాందేవ్‌తో నాకు 30 ఏళ్ల అనుబంధం ఉంది. ఆయన యోగాను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లారు. టెక్నాలజీ వ్యసనంగా మారకుండా ఉండాలంటే, దానికి యోగా, ఆధ్యాత్మికత వంటివి జోడించాలి. యోగాతో శరీరం, మెదడు అనుసంధానమవుతాయి," అని అన్నారు. యోగాను ప్రజల్లోకి తీసుకెళ్లినందుకు రాందేవ్‌కు దేశ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతాల్లో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే 6-7 శతాబ్దాల నాటి చారిత్రక ఉండవల్లి గుహల వద్ద ఈ కార్యక్రమం చేపట్టామని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌ను దేశానికి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలని బాబా రాందేవ్‌ను కోరారు. ప్రధాని నరేంద్ర మోదీ కృషితో యోగాకు అంతర్జాతీయ గుర్తింపు లభించిందని, నేడు 190 దేశాలు యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాయని గుర్తుచేశారు. ఆధ్యాత్మికతతో కూడిన వికసిత్ భారత్ సాధనలో ప్రధానికి అండగా నిలుస్తామని చెప్పారు. రాష్ట్రంలో ప్రజా ఆరోగ్యం కోసం 'సంజీవని' ప్రాజెక్టును అమలు చేస్తున్నామని, ఇందులో రోగ నివారణకు పెద్దపీట వేస్తూ యోగా, ప్రాణాయామం వంటి వాటిని చేర్చుతున్నామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంచడంతో పాటు, 20 లక్షల మంది రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు ప్రోత్సహిస్తున్నామని, రసాయన రహిత పంటల ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. దేవతల రాజధాని స్ఫూర్తితో ప్రజా రాజధాని అమరావతిని నిర్మిస్తున్నామని, భూములిచ్చిన రైతులకు ధన్యవాదాలు తెలిపారు. కాలుష్య రహిత, నివాస యోగ్య నగరంగా, అభివృద్ధి, ఆధ్యాత్మికత, పర్యాటకానికి పెద్దపీట వేస్తూ అమరావతిని భవిష్యత్ నగరంగా తీర్చిదిద్దుతామని ఆయన పునరుద్ఘాటించారు.

## నిరాహార దీక్ష చేస్తా

మొదటిపేజీ తరువాయి - ఈరోజు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కేటీకే-5 గనిని సందర్శించారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలపై ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంపై, సింగరేణి యాజమాన్యంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సింగరేణిలో మెడికల్ అన్‌ఫిట్ కోసం దరఖాస్తు చేసుకుని పెండింగ్‌లో ఉన్న దాదాపు 1200 మంది వారసులకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి ఒక నెల రోజులు టైమ్ ఇస్తున్నామని, ఆలోగా ప్రక్రియ పూర్తి చేయకపోతే జులై 20 నుంచి తాను నిరాహార దీక్షకు కూర్చుంటానని హెచ్చరించారు. సింగరేణిలో ఏ చిన్న పని జరగాలన్నా నేరుగా డిప్యూటీ సీఎం ఆఫీస్ నుంచే లంచాలు అడుగుతున్నారంటూ కవిత సంచలన ఆరోపణ చేశారు. కాంగ్రెస్ పాలనలో లాభాల్లో ఉన్న సింగరేణిని నష్టాల్లోకి నెట్టేస్తున్నారని మండిపడ్డారు. మొన్న జరిగిన ప్రమాదంలో ఒక కార్మికుడికి తీవ్ర గాయాలవడానికి యాజమాన్యం వాడుతున్న నాసిరకం డిటోనేటర్లే కారణమన్నారు. గనుల లోపల పని చేసే కార్మికులకు కనీసం స్వచ్ఛమైన గాలి, మంచి నీరు కూడా ఇవ్వకుండా అధికారులు కక్కుర్తి పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిటైర్ అయిన కార్మికులకు సొంత ఇంటి కల నెరవేర్చడం కోసం సింగరేణికి ప్రత్యేకంగా 'హౌసింగ్ బోర్డు' ఏర్పాటు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం లేదా కార్మిక సంఘం తరఫున రూ. 10 లక్షల ఆర్థిక సాయం అందించాలన్నారు. అలాగే విజిలెన్స్ ఎంక్వయిరీల పేరుతో కార్మికులను భయభ్రాంతులకు గురిచేయవద్దని అన్నారు. ఉద్యమ కాలం నుంచే తాను సింగరేణి కార్మికులతో కలిసి నడిచానని గుర్తుచేసిన కవిత... తెలంగాణ హక్కుల కోసం తాను స్థాపించిన 'తెలంగాణ రక్షణ సేన' పార్టీని భూపాలపల్లి ప్రజలు, బొగ్గుగని కార్మికులు గుండెల్లో పెట్టుకుని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.


## యోగా ఒక మతానికి పరిమితం కాదు

మొదటిపేజీ తరువాయి - భారీ యోగా ఉత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు... యోగా విశిష్టతపై అత్యంత స్పష్టమైన, కీలకమైన వ్యాఖ్యలు చేశారు. యోగాను ఒక మత కోణంలో చూసే వారిపై ఆయన తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. యోగా అనేది ఏ ఒక్క మతానికో, వర్గానికో పరిమితమైంది కాదని... దానికి మతాన్ని ఆపాదించి చూడటం ముమ్మాటికీ మూర్ఖత్వమే అవుతుందని వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు. "ప్రపంచానికి భారతదేశం అందించిన అత్యంత గొప్ప అమూల్యమైన కానుక యోగా. ఇది కేవలం వ్యాయామం కాదు.. మనిషిని సమగ్ర మనిషిగా మార్చే అద్భుత సాధనం. మానవ చైతన్యానికి, సర్వమానవ సౌభ్రాతృత్వానికి ఇదొక నిదర్శనం. మానసిక ఒత్తిడిని దూరం చేసి, గుండె నిబ్బరాన్ని, ఆధ్యాత్మిక స్థైర్యాన్ని ఇచ్చే ఈ జీవన విధానాన్ని మన పూర్వీకులు మనకు అందించారు. ప్రకృతి ఒడిలో జీవిస్తూ ఆరోగ్యమే మహాభాగ్యం అనే మాటను ప్రతి ఒక్కరూ నిజం చేయాలి" అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్ మాట్లాడుతూ... విశ్వవ్యాప్తంగా యోగాకు వస్తున్న గుర్తింపు మన దేశానికి గర్వకారణమన్నారు. యోగా అనేది మన ప్రాచీన సంస్కృతిలో ఒక భాగమని, నేటి ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరికీ శారీరక, ఆరోగ్య చింతన ఎంతో అవసరమని పేర్కొన్నారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మాట్లాడుతూ... ప్రధాని మోదీ చొరవతోనే 12 సంవత్సరాల క్రితం యోగాకు అంతర్జాతీయంగా గుర్తింపు లభించిందని, నేడు ప్రపంచ దేశాలన్నీ యోగాను అనుసరిస్తున్నాయని గుర్తు చేశారు. డిప్రెషన్ లాంటి సమస్యలను దూరం చేయడానికి యోగా అద్భుతంగా పనిచేస్తుందని, పిల్లల నుండి పెద్దల వరకు అందరూ దీనిని రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు.

## మెట్రో పెండింగ్ సమస్యలు.. కిషన్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ

మొదటిపేజీ తరువాయి - వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి ఆయన లేఖ రాశారు. జూన్ 22, 23 తేదీల్లో తాను ఢిల్లీ పర్యటనలో ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత పత్రాలతో వస్తానని, అధికారులతో కలిసి సమావేశానికి హాజరవుతానని ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రధానంగా మెట్రో మొదటి దశకు సంబంధించిన ఐఆర్ఎఫ్‌సీ (ఐఆర్ఎఫ్‌సీ) నిధుల విడుదల, రెండో దశ విస్తరణకు అవసరమైన అనుమతులపై చర్చించాల్సి ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరానికి మెట్రో రైలు అత్యంత కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టు అని ఆయన ఈ సందర్భంగా నొక్కిచెప్పారు. పెండింగ్ అంశాలపై త్వరితగతిన సానుకూల నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి తన లేఖలో వివరించారు.

## పీఎం కిసాన్ 23వ విడత నిధులను విడుదల చేసిన ప్రధాని మోదీ



మొదటిపేజీ తరువాయి - కింద దేశవ్యాప్తంగా 9.44 కోట్లకు పైగా అర్హులైన రైతు కుటుంబాల బ్యాంకు ఖాతాల్లోకి మొత్తం రూ. 18,880 కోట్లకు పైగా నగదు జమ అయింది. 'పీఎం కిసాన్ ఉత్సవ్ దివస్' సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో, ప్రతి లబ్ధిదారునికి రూ. 2,000 చొప్పున ఆర్థిక సాయం అందింది. వ్యవసాయ పనులతో పాటు ఇతర కుటుంబ అవసరాలకు ఈ మొత్తం రైతులకు సకాలంలో అండగా నిలుస్తుందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. 2019 ఫిబ్రవరిలో ప్రారంభమైన ఈ పథకం ద్వారా చిన్న, సన్నకారు రైతులకు ఏటా రూ. 6,000 చొప్పున మూడు విడతల్లో ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. తాజా విడుదలతో కలిపి ఈ పథకం కింద ఇప్పటివరకు రూ. 4.46 లక్షల కోట్లకు పైగా నిధులను పంపిణీ చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ విడతలో పశ్చిమ బెంగాల్‌లోని 45.35 లక్షల మంది రైతులకు రూ. 907 కోట్లు, గుజరాత్‌లోని 51.28 లక్షల మంది రైతులకు రూ. 1,025 కోట్లు అందాయి. దేశవ్యాప్త లబ్ధిదారులలో 2.18 కోట్లకు పైగా మహిళా రైతులు ఉండటం గమనార్హం. పథకం ప్రయోజనాలను సక్రమంగా పొందేందుకు రైతులు తమ ఈ-కేవైసీ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని అధికారులు సూచించారు. లబ్ధిదారులు తమ పేరును జాబితాలో తనిఖీ చేసుకునేందుకు జూఎెఆయిఖఆ.స్రశీజ.అఆ వెబ్‌సైట్‌లోని 'ఫార్మర్స్ కార్నర్'ను సందర్శించవచ్చు.

## చిన్నారులతో కలిసి రాగి జావ తాగిన సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి - ఈ దృశ్యం ఆవిష్కృతమైంది. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర, అన్నదాత సుఖీభవ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు గ్రామానికి విచ్చేసిన సీఎం.. తన పర్యటనను అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించడంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారులతో సరదాగా ముచ్చటిస్తూ, వారి బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రం టీచర్, సహాయకురాలు ఆయనకు స్వాగతం పలికారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'నెట్ జీరో' విధానంలో భాగంగా, రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలను కాలుష్యరహితంగా మార్చే కార్యక్రమానికి సీఎం ఇక్కడే శ్రీకారం చుట్టారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.32 కోట్ల వ్యయంతో 44,346 అంగన్‌వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్‌లు, స్టీల్ పాత్రలను పంపిణీ చేసే బృహత్తర పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఇందులో భాగంగా లింగంగుంట్ల అంగన్‌వాడీ కేంద్రానికి ఇండక్షన్ స్టవ్, కొత్త పాత్రలను స్వయంగా అందించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రం ద్వారా చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, గర్భిణులు, బాలింతలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. స్టాక్ వివరాలను పరిశీలించారు. అనంతరం, అంగన్‌వాడీ సహాయకురాలు కొత్త ఇండక్షన్ స్టవ్‌పై సీఎం సమక్షంలోనే రాగి జావ తయారు చేశారు. చంద్రబాబు చిన్నారులతో కలిసి కింద కూర్చుని ఆ జావను స్వీకరించారు. ఆయన చర్య అక్కడున్న వారిని ఆకట్టుకుంది. పర్యటనలో భాగంగా పచ్చదనాన్ని ప్రోత్సహిస్తూ అంగన్‌వాడీ ప్రాంగణంలో సిబ్బందితో కలిసి మొక్క నాటారు.

**అన్నదాతలకు అండగా.. ఖాతాల్లోకి రూ.3,125 కోట్లు**

ఈ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు 'అన్నదాత సుఖీభవ' కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. 2026 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి మొదటి విడత ఆర్థిక సాయాన్ని ఆయన బటన్ నొక్కి విడుదల చేశారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని 46.85 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.3,125 కోట్లు జమ అయ్యాయి. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని రైతులతో ముఖాముఖి నిర్వహించి, ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగవుతున్న పంటల వివరాలు, రైతుల అనుభవాలను అడిగి తెలుసుకోనున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## క్రిమినల్స్‌కు కులం లేదు వైసీపీ గూండాలను తొక్కి నార తీస్తా

మొదటిపేజీ తరువాయి - మతం, ప్రాంతం వంటివి అంటగట్టి వెనకేసుకొచ్చే సంస్కృతికి చరమగీతం పాడతామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. నేరాలకు పాల్పడింది తన పార్టీ నాయకులైనా సరే ఉపేక్షించేది లేదని, పోలీసుల విధుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ జోక్యం చేసుకోనని హామీ ఇచ్చారు. కాకినాడలో జరిగిన 'మన ఊరు - మాట మంతి' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, గత ఐదేళ్ల పాలనలో వ్యవస్థలను నిర్వీర్యం చేశారని, క్రిమినల్స్‌ను ప్రోత్సహించారని తీవ్రస్థాయిలో విమర్శించారు. ముఖ్యంగా వైసీపీకి చెందిన రౌడీ మూకలను, గుండాలను తొక్కి నార తీస్తాను అంటూ తీవ్ర పదజాలంతో హెచ్చరించారు.

**వైసీపీ గుండాలకు బహిరంగ హెచ్చరిక**

"రక్తపాతం సృష్టిస్తాం, కుత్తుకలు కోస్తాం అని విర్రవీగుతున్న ప్రతి వైసీపీ గుండాకు కెమెరా సాక్షిగా చెబుతున్నా. మీ పిచ్చి వేషాలు మా దగ్గర చెల్లవు. ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయి. ప్రజల చేతిలో నిర్ణయం ఉంటుంది. ఒకవేళ మీ ప్రభుత్వమే వచ్చినా సరే, మిమ్మల్ని తొక్కి నార తీస్తాను, గుర్తుపెట్టుకోండి. గతంలో వైసపీకి పనిచేశామని ఇప్పటికీ విధేయత చూపిస్తున్న కొందరు అధికారులపై ప్రత్యేక దృష్టి పెడతాను" అని పవన్ తీవ్రంగా హెచ్చరించారు. "దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చాను. పదవుల కోసం కాదు. కాకినాడలో ఛార్జ్ తీసుకున్న తర్వాత ఎవరు ఎస్పీగా, కలెక్టర్‌గా ఉండాలో నేను నిర్దేశించలేదు. వ్యవస్థలను బలోపేతం చేయండి, నా నుంచి ఒక్క ఫోన్ కాల్ కూడా రాదని వారికి చెప్పాను. నా పార్టీ వాళ్లను పట్టుకున్నా వదలమని చెప్పను. ఎమ్మెల్సీ తన డ్రైవర్‌ను చంపేస్తే జైలుకు వెళ్లి అభినందించే వ్యక్తిని నేను కాదు. తెలిసి తెలియని వయసులో 23 నేరాలు చేసిన వాడ్ని కూడా పసిపిల్లవాడని వెనకేసుకొచ్చే నాయకుడిని కాదు" అని పవన్ పరోక్ష వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి నేరపూరిత భావజాలాన్ని ప్రోత్సహిస్తే భవిష్యత్తు ఊహకు అందకుండా తయారవుతుందని ప్రజలను హెచ్చరించారు.

**శాంతిభద్రతల పునరుద్ధరణే లక్ష్యం**

శాంతిభద్రతలు పటిష్టంగా ఉంటేనే పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాలు వస్తాయని, సమాజం సవ్యంగా ముందుకు సాగుతుందని పవన్ కల్యాణ్ అన్నారు. "లా అండ్ ఆర్డర్ అనేది కేవలం ప్రభుత్వ విధి మాత్రమే కాదు, నాగరిక సమాజానికి అది పునాది. అది లేకపోతే సంక్షేమం, ఉద్యోగాలు, వ్యాపారాలు అన్నీ కుప్పకూలిపోతాయి. రూల్ ఆఫ్ లాను బలంగా నిలబెట్టాల్సిన బాధ్యత అధికారులదే. ఏ విషయంలోనైనా ఒత్తిడి తీసుకువచ్చేలా నా నుంచి ఒక్క ఫోన్ కాల్ కూడా రాదు" అని ఎస్పీ, కలెక్టర్లను ఉద్దేశించి అన్నారు.

క్రిమినల్స్‌కు కులం రంగు పులమొద్దు

కొందరు నేరస్తులకు కులం రంగు పులిమి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని, ఇది రాష్ట్ర భవిష్యత్తుకు అత్యంత ప్రమాదకరమని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. "ఆంధ్రప్రదేశ్‌కు పట్టిన కులం దరిద్రం వదిలితే తప్ప రాష్ట్రం బాగుపడదు. క్రిమినల్‌కు కులం ఉండదు. అత్యాచారం చేసేవాడికి, దోపిడీ చేసే నీచుడికి కులం ఎందుకు ఉంటుంది? అలాంటి వారిని వెనకేసుకొస్తే అది ఆ వ్యక్తి నైజాన్ని తెలుపుతుంది. ఎమ్మెల్సీ అనంతబాబు ఒక దళిత డ్రైవర్‌ను హత్య చేస్తే, అది కాపులందరికీ చెడ్డపేరు అవుతుందా? ప్రతిదానికీ కులాన్ని లాగడం సరికాదు" అని ఆయన ప్రశ్నించారు. సుగాలి ప్రీతి, వివేకానంద రెడ్డి హత్య కేసుల్లో గత ప్రభుత్వం సాక్ష్యాలను నాశనం చేయడం వల్లే నేరస్తులకు శిక్ష పడటం కష్టమవుతోందని అన్నారు.

**తప్పుడు ఎస్సీ, ఎస్టీ కేసులపై కఠినంగా ఉండాలి**

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తున్నారని పవన్ విమర్శించారు. "నిజమైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను ఎంత బలంగా ఎదుర్కొంటామో, తప్పుడు కేసులను కూడా అంతే బలంగా నిలువరించాలి. బాబాసాహెబ్ అంబేద్కర్ మీద గౌరవం ఉన్నవారెవరూ తప్పుడు కేసులు పెట్టరు. సుప్రీంకోర్టు కూడా దీనిపై స్పందించిందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. మా కూటమి నాయకులు కూడా ఇలాంటి వాటిని ప్రోత్సహించవద్దు" అని విజ్ఞప్తి చేశారు.

**పౌర సమాజం మేల్కోవాలి**

ప్రజలు కూడా తమ బాధ్యతను గుర్తించాలని, తమ ప్రాంతాల్లో జరిగే అన్యాయాలపై గొంతెత్తాలని పవన్ పిలుపునిచ్చారు. "కుల సంఘాలకు వాట్సాప్ గ్రూపులు ఉన్నప్పుడు, శాంతిభద్రతల కోసం ఎందుకు లేవు? మీ వీధిలో 30-40 మంది కలిసి ఒక గ్రూప్‌గా ఏర్పడండి. సిటిజన్ కౌన్సిల్స్ ఏర్పాటు చేసుకోండి. మీరు బలంగా నిలబడితే, ఏ క్రిమినల్ కూడా తలెత్తడానికి భయపడతాడు. జనసేన ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా లా అండ్ ఆర్డర్ సమస్యలపై ఎక్కడికక్కడ గొంతెత్తాలి. నన్ను కులానికి పరిమితం చేయొద్దు" అని చేతులెత్తి నమస్కరిస్తూ కోరారు. వ్యవస్థాగత వైఫల్యం వల్లే ఒక ఎస్పై పరిష్కరించాల్సిన సమస్య డిప్యూటీ సీఎం వద్దకు వస్తోందని, ఇలాంటి పరిస్థితులను మార్చడానికే తాను కట్టుబడి ఉన్నానని పవన్ కల్యాణ్ పునరుద్ఘాటించారు.

## ప్రపంచం ముందు పాక్ పరువు తీస్తున్న 'సొంత రిపోర్టు కార్డ్'!

మొదటిపేజీ తరువాయి - అవినీతి నియంత్రణ వంటి అంశాల్లో ఇస్లామాబాద్ తీరుపై సొంత మీడియానే గగ్గోలు పెడుతోంది. ప్రపంచ దేశాలు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. తాజాగా అమెరికా, యూరోపియన్ యూనియన్ నుంచి వచ్చిన వ్యాఖ్యలు కూడా ఈ చర్చను మరింత ముందుకు తీసుకెళ్లాయి. 'అమెరికా వాణిజ్య ప్రతినిధుల కార్యాలయం' (యూఎస్‌టీఆర్) తాజా సమీక్షలో వెట్టి చాకిరీని అరికట్టడంలో పాకిస్థాన్ తగిన చర్యలు తీసుకోవడం లేదని పేర్కొంది. మరోవైపు యూరోపియన్ యూనియన్ మానవ హక్కులు, కార్మిక రక్షణ, పాలనా సంస్కరణల విషయంలో స్పష్టమైన పురోగతి చూపించాలని పాకిస్థాన్‌ను కోరింది.

దేశంలోనే పెరుగుతున్న అసంతృప్తి

ఇటీవలి కాలంలో పాకిస్థాన్ మీడియా కూడా ప్రభుత్వ పనితీరుపై విమర్శనాత్మక కథనాలు ప్రచురిస్తోంది. ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగ పరిరక్షణ, మానవ హక్కులు, కార్మిక హక్కులు ఒత్తిడిలో ఉన్నాయని పలు విశ్లేషణలు చెబుతున్నాయి. పాలన అనే అంశం రాజకీయ నాయకుల ప్రాధాన్య జాబితాలో ఎప్పుడూ ముందుండలేదని స్థానిక మీడియానే విమర్శిస్తోంది. ప్రభుత్వం సంస్కరణలు, అభివృద్ధి పథకాల గురించి పెద్ద ఎత్తున ప్రకటనలు చేసినా సాధారణ ప్రజల జీవితాల్లో మాత్రం పెద్ద మార్పు కనిపించడం లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆర్థిక ఇబ్బందులు, రాజకీయ అణచివేత, ప్రజలకు సరైన ప్రాతినిధ్యం లేకపోవడం వంటి సమస్యలు కొనసాగుతున్నాయని నివేదికలు సూచిస్తున్నాయి.

యువతలో పెరుగుతున్న అసహనం

పాకిస్థాన్ జనాభాలో యువతే అత్యధికం. అయితే ఉద్యోగ అవకాశాల కొరత, ఆర్థిక మందగమనం, రాజకీయ అనిశ్చితి కారణంగా యువతలో అసంతృప్తి పెరుగుతోందని పరిశీలకులు చెబుతున్నారు. తమ సమస్యలను బలంగా వినిపించే రాజకీయ వేదికలు లేకపోవడం కూడా పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తోందని అభిప్రాయపడుతున్నారు.

సైన్యం జోక్యంపై ప్రశ్నలు

పాకిస్థాన్ రాజకీయ వ్యవస్థపై వచ్చిన అనేక నివేదికల్లో మరో అంశం ప్రధానంగా ప్రస్తావనకు వస్తోంది. అదే సైన్యం ప్రభావం. పౌర ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పటికీ కీలక నిర్ణయాల్లో సైన్యం ప్రభావం అధికంగా ఉంటోందనే విమర్శలు చాలా కాలంగా ఉన్నాయి. ఈ పరిస్థితి వల్ల పార్లమెంట్ బలహీనపడిందని, అధికారాలు కొద్దిమందికే కేంద్రీకృతమయ్యాయని, విభిన్న అభిప్రాయాలను అణచివేస్తున్నారని విశ్లేషణలు చెబుతున్నాయి. దీనివల్ల ప్రజాస్వామ్య వ్యవస్థ బలహీనపడుతోందని ఆందోళన వ్యక్తమవుతోంది.

అవినీతి వల్ల వేల కోట్ల నష్టం

పాకిస్థాన్ ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్యల్లో అవినీతి ఒకటి. ప్రతి ఏడాది దేశ జీడీపీలో 5 నుంచి 6.5 శాతం వరకు అవినీతి కారణంగా నష్టపోతున్నట్లు అంచనాలు ఉన్నాయి. డాలర్లలో చూస్తే ఇది 20 నుంచి 26 బిలియన్ డాలర్ల మధ్య ఉండొచ్చని నివేదికలు పేర్కొంటున్నాయి. ఈ మొత్తాన్ని దేశ ఆరోగ్య రంగ బడ్జెట్‌తో పోలిస్తే పరిస్థితి తీవ్రత అర్థమవుతుంది. పాకిస్థాన్ మొత్తం ఆరోగ్య వ్యయం కంటే రెండున్నర రెట్లు ఎక్కువ మొత్తం అవినీతి వల్ల కోల్పోతున్నట్లు అంచనా.

పెట్టుబడులకు దెబ్బ

అధికార యంత్రాంగంలో జవాబుదారీతనం లేకపోవడం, రాజకీయ ఆశ్రిత పక్షపాతం, అవినీతికి లోనవుతున్న న్యాయ వ్యవస్థ వంటి అంశాలు పెట్టుబడిదారుల విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయని నివేదికలు చెబుతున్నాయి. ప్రభుత్వ సేవలు పొందేందుకు సాధారణ ప్రజలు కూడా లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితులు కొనసాగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. అధికారాలు ప్రజా ప్రయోజనాల కోసం కాకుండా కొద్దిమంది రాజకీయ, ఆర్థిక వర్గాల ప్రయోజనాల కోసం వినియోగించబడుతున్నాయనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.

ప్రపంచం దృష్టిలో పాకిస్థాన్

మానవ హక్కులు, కార్మిక రక్షణ, న్యాయ వ్యవస్థ పనితీరు వంటి అంశాలు ఇప్పుడు పాకిస్థాన్ వాణిజ్య సంబంధాలపై కూడా ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా అమెరికా, యూరోపియన్ యూనియన్ వంటి కీలక భాగస్వాములు ఈ అంశాలను సీరియస్‌గా తీసుకుంటున్నాయి. పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజాస్వామ్య సంస్కరణలు లేకపోతే పాకిస్థాన్ అంతర్జాతీయంగా మరింత ఒంటరయ్యే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. దేశంలో అస్థిరత కూడా మరింత పెరిగే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.

## 'పాక్‌లో మీడియా స్వేచ్ఛ లేదు'.. కుండబద్ధలు కొట్టిన అమెరికా!

మొదటిపేజీ తరువాయి - పత్రికా స్వేచ్ఛ లేదని వ్యాఖ్యానించారు. ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన వాన్స్ అమెరికాలో ఒప్పందాల వివరాలు ప్రజలకు అందుబాటులో ఉంచాలనే అంచనాలు ఉంటాయని చెప్పారు. కానీ పాకిస్థాన్, ఖతార్ వ్యవస్థల్లో అలాంటి సంప్రదాయం లేదని వ్యాఖ్యానించారు. అందుకే ఇరాన్‌తో ఒప్పంద వివరాలు విడుదల చేసే విషయంలో కొంత గందరగోళం ఏర్పడిందని తెలిపారు. ఇప్పటికే ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచీలో పాకిస్థాన్ 180 దేశాల్లో 153వ స్థానంలో ఉంది. అక్కడ జర్నలిస్టుల స్వేచ్ఛపై అంతర్జాతీయ సంస్థలు గతంలోనూ ఆందోళనలు వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో వాన్స్ వ్యాఖ్యలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మరోవైపు అమెరికా-ఇరాన్ ఒప్పందాన్ని తమ దౌత్య విజయంగా పాకిస్థాన్ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోంది. అయితే స్విట్జర్లాండ్‌లో జరగాల్సిన సంతకాల కార్యక్రమం రద్దు కావడం కూడా పాకిస్థాన్‌కు ఇబ్బందిగా మారింది. చివరకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ డిజిటల్ పద్ధతిలో ఒప్పందంపై సంతకాలు చేశారు.

## 'కొన్నిసార్లు బుర్ర ఉపయోగించి శాంతించాలి'



మొదటిపేజీ తరువాయి - సరిహద్దుల్లో సరికొత్తగా రేగిన హింస కారణంగా అంతర్జాతీయ చర్చలు ప్రమాదంలో పడటంతో.. హిజ్బుల్లాతో కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించాల్సిందిగా తాను ఇజ్రాయెల్ అధికారులపై వ్యక్తిగతంగా ఒత్తిడి తెచ్చినట్లు ట్రంప్ వెల్లడించారు. శుక్రవారం 'ఎన్‌బీసీ న్యూస్'కు ఇచ్చిన ప్రత్యేక ఫోన్ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. "కొన్నిసార్లు మీరు కాస్త శాంతించాలి, మీ బుర్రను ఉపయోగించాలి" అని తాను ఇజ్రాయెల్ ఉన్నతాధికారులకు హితవు పలికినట్లు పేర్కొన్నారు. అయితే ఈ విషయంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో ఆయన నేరుగా మాట్లాడిందీ.. లేనిదీ స్పష్టం చేయలేదు. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యల అనంతరం, అమెరికా సీనియర్ అధికారుల సమక్షంలో ఖతార్, ఇరాన్ దేశాల దౌత్య సాయంతో ఇజ్రాయెల్-హిజ్బుల్లా మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. లెబనాన్ స్థానిక కాలమానం ప్రకారం శుక్రవారం సాయంత్రం 4 గంటల నుంచి ఈ తాత్కాలిక సంధి అమల్లోకి వచ్చింది. ఈ ఒప్పందానికి కొన్ని గంటల ముందే దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన భారీ వైమానిక, ఆర్టిలరీ దాడుల్లో 47 మంది మరణించినట్లు లెబనాన్ ఆరోగ్య శాఖ తెలిపింది. ఈ తాజా ఒప్పందం ప్రకారం.. హిజ్బుల్లా గనుక దాడులకు దిగకపోతే ఇజ్రాయెల్ కూడా తన దూకుడును తగ్గిస్తుందని, అయితే దక్షిణ లెబనాన్ సరిహద్దుల్లోని బఫర్ జోన్ నుంచి తమ దళాలను ప్రస్తుతానికి వెనక్కి రప్పించబోమని ఇజ్రాయెల్ రక్షణ వర్గాలు స్పష్టం చేశాయి. ఈ వారంలోనే అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన తాత్కాలిక అణు ఒప్పందం, ఆంక్షల సడలింపు చర్చలకు ఈ సరిహద్దు ఉద్రిక్తతలు పెద్ద అడ్డంకిగా మారాయి. లెబనాన్ సరిహద్దుల్లో శాంతి నెలకొంటేనే స్విట్జర్లాండ్‌లో జరగబోయే తదుపరి సాంకేతిక చర్చలకు హాజరవుతామని ఇరాన్ షరతు పెట్టడంతో వైట్ హౌస్ ఈ కాల్పుల విరమణను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ నేపథ్యంలోనే అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తన స్విట్జర్లాండ్ పర్యటనను తాత్కాలికంగా రద్దు చేసుకున్నారు. ఇరాన్ ఆర్థికంగా, సైనికంగా బలహీనపడిందని, ఈ ఒప్పందం వల్ల టెహ్రాన్‌కు ఎలాంటి ఆర్థిక ప్రయోజనం చేకూరలేదని ట్రంప్ సోషల్ మీడియా వేదికగా సమర్థించుకున్నారు. ప్రస్తుతం కుదిరిన ఈ తాత్కాలిక సంధి పశ్చిమాసియాలో దీర్ఘకాలిక శాంతికి మరియు అమెరికా-ఇరాన్ దౌత్య విజయానికి పునాదిగా మారుతుందని అంతర్జాతీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## సర్ మ్యాపింగ్ కార్యక్రమంలో పాల్గొన్నా తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్

సర్ మ్యాపింగ్ కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించాలని సూచించిన అడివప్ప గౌడ్....



**కౌతాళం జూన్ 20 మనం ప్రభ న్యూస్:** కౌతాళం మండలంలోని వల్లూరు గ్రామంలో నిర్వహిస్తున్న సర్ మ్యాపింగ్ కార్యక్రమాన్ని బూత్ నెంబర్ 13,14 లోశనివారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడివప్ప గౌడ్ మాట్లాడుతూ మ్యాపింగ్ ప్రక్రియ పురోగతి క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరు మరియు నమోదవుతున్న వివరాలను పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఎన్నికలు సంఘం నిబంధనలు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని తెలిపారు. ార×= 2025 కార్యక్రమం విజయవంతంగా అమలు కావాలంటే క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి కచ్చితమైన వివరాలను సేకరిస్తారని తెలిపారు. ముఖ్యంగా సమాచారాన్ని జాగ్రత్తగా ధ్రువకరించాలని సిబ్బందికి సూచించారు. ఎలాంటి పొరపాటు లేకుండా పనులను పూర్తి చేసి ఓటర్ జాబితా సమగ్రతను కాపాడాలని సూచించారు.ార×= 2025 కార్యక్రమంలో భాగంగా బూత్ లెవెల్ అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి మరణించిన, వేరే ప్రాంతాలకు మారిన మరియు డూప్లికేట్ ఓటర్ల వివరాలను కూడా పరిశీలిస్తారని తెలిపారు. అలాగే అర్హులైన కొత్త ఓటర్లను జాబితాలో చేర్చడంతో పాటు ఓటర్లు తమ వివరాలు సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీలిస్తారని తెలిపారు.ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారం ను తీసుకున్న తర్వాత తమ గుర్తింపు కార్డు పాస్పోర్ట్ సైజు ఫోటోను ఇచ్చి అవసరమైన సమాచారం సంబంధిత పత్రాలను బిఎల్వోలకు అందించి, ప్రజలు పూర్తి సహకారం అందించాలని అడివప్ప గౌడ్ సూచించారు.సర్ మ్యాపింగ్ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించి, సంబంధిత అధికారులకు అందజేస్తారని, ఇదే సర్ యొక్క ఉద్దేశమని అడివప్ప గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు తమ్ములు, బూత్ లెవెల్ అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా ఎరువులు అందజేత



**మంత్రాలయం , జూన్ 20,మనం న్యూస్ :-** మంత్రాలయం మండల పరిధిలోని చెట్నెహళ్ళి గ్రామంలో ఉన్న రైతు సేవా కేంద్రంలో టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి ఆదేశాలు మేరకు మంచాల సొసైటీ డైరెక్టర్ చాపల నాగేష్ రైతులకు శనివారం యూరియా ఎరువులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అన్ని విధాలుగా రైతులకు అండగా నిలుస్తోందన్నారు. మంత్రాలయం మండలంలో యూరియా ఎరువులు కొరత లేకుండా టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి చొరవ తీసుకున్నారని , ప్రతి రైతుకు యూరియా అందించడమే ఆయన లక్ష్యం అన్నారు. , రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, ఓటీపీ విధానం ద్వారా పారదర్శకంగా ఎరువులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రైతులు , వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

### భాష్యం పాఠశాలలో ముందస్తు

## ఫాదర్స్ డే వేడుకలు





**పెద్దకడబూరు జూన్ 20,ప్రభ మనం న్యూస్:** భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ వైస్ చైర్మన్ హనుమంతరావు, రాయలసీమ వన్ జెడిఈఓ శ్రీమతి కవితఆదేశాల మేరకు భాష్యం పాఠశాలలో ఘనంగా ఫాదర్స్ డే ను జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జెడ్ ఈవో కవిత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ నెలలో వచ్చే మూడవ ఆదివారాన్ని అంతర్జాతీయ పితృ దినోత్సవంగా జరుపుకుంటామని తెలియజేశారు. నాన్న.. కుటుంబానికి వెన్నెముకనీ సృష్టిలో అమ్మ ప్రేమ ఎంత స్వచ్ఛమైనదో నాన్న బాధ్యత,త్యాగం కూడా అంతే గొప్పవని ఉదయం లేచిన మొదలు రాత్రి వరకు కుటుంబ భవిష్యత్తు కోసం పిల్లల ఆనందం కోసం ఆయన పడే పోరాటం వర్ణనాతీతం కుటుంబంలో అందరి అవసరాలు తీరుస్తూ తన కోరికలను ఇష్టాలను త్యాగం చేసి ఏకైక వ్యక్తి నాన్న అని నాన్న యొక్క గొప్పతనాన్ని విద్యార్థినీ విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు తెలియజేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల ఫాదర్స్ కు ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది.గెలుపొందిన ఫాదర్స్ కు జెడిఓ శ్రీమతి కవిత మరియు ప్రిన్సిపల్ నాగరాజ్ చేతులమీదుగా బహుమతులను ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయ, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థి విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమం కూటిమి ప్రభుత్వ లక్ష్యం

### అంగన్వాడి కేంద్రాన్ని పాఠశాలలను సందర్శించిన నాయకుల

### టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి నరవ శశిరేఖ







**పెద్దకడబూరు జూన్ 20 ప్రభ మనం,న్యూస్:** గ్రామాభివృద్ధి ప్రజాసంక్షేమం కూటిమి ప్రభుత్వ లక్ష్యం అని జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి హనుమాపురం ఎంపిటిసి సభ్యురాలు నరవ శశిరేఖ తెలిపారు.శనివారం పెద్దకడబూరు మండల పరిధిలోని హనుమాపురం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో అమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలపై అధికారులు గ్రామ ప్రజలతో చర్చించారు.అనంతరం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి,చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం,హాజరు నమోదు, పారిశుధ్య నిర్వహణ,మౌలిక సదుపాయాల పరిస్థితిని పరిశీలించారు.పిల్లల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అమెతెలిపారు.అంగన్వాడి సేవలు నాణ్యతగా అందించాలని,లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో చేరేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు బిపి.ఈరన్న,రాజశేఖర్ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి కృషి చేస్తా

## మంత్రాలయం టీడీపీ బాధ్యులు ఎన్. రాఘవేంద్ర రెడ్డి







**మంత్రాలయం ,జూన్ 20,మనం న్యూస్ ;-** మంత్రాలయం మండల కేంద్రంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల ను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని మంత్రాలయం టీడీపీ బాధ్యులు ఎన్. రాఘవేంద్ర రెడ్డి అన్నారు. శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన మంత్రాలయంలోని రాఘవేంద్రపురంలో ఉన్న అంగన్వాడీ కేంద్రం-3 ను మంత్రాలయం జనసేన పార్టీ ఇన్చార్జ్ బి లక్ష్మన్న తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి వసతులు, చిన్నారులకు అందుతున్న సేవలు, పరిశుభ్రత, పోషకాహార కార్యక్రమాల అమలు తీరును పరిశీలించి ,అక్కడి పరిస్థితుల పై సిడిపిఓ రాజేశ్వరి దేవి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యం, విద్య, పోషకాహారం ప్రతి కుటుంబ భవిష్యత్తుకు పునాది అంగన్వాడీ కేంద్రాలు అని , మరింత మెరుగైన సేవలు అందించేలా అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తాన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో, గ్రామాలోని ప్రభుత్వ సంస్థల పనితీరును నిరంతరం పరిశీలిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామన్నారు.అనంతరం అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటించి, వారి ఆరోగ్యం, విద్యాభివృద్ధిపై ఆరా తీశారు. చిన్నారులతో కలిసి అంగన్వాడీలో భోజనం చేస్తూ వారికి అందిస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించారు.తదనంతరం అంగన్వాడీ కేంద్రంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నూర్జహన్ ఈఆర్డీఓ ఉపేంద్ర రెడ్డి రెవెన్యూశాఖ అధికారులు జనార్దన్ రావు , భీమన్న గౌడ్ భీమయ్య , , మండల ప్లానింగ్ అధికారి రాజు , టీడీపీ పట్టణ అధ్యక్షుడు వరదరాజు ,ఎంపీటీసీ వెంకటేష్ మంచాల సొసైటీ డైరెక్టర్ చాపల నాగేష్ , సీనియర్ నాయకులు అశోక్ రెడ్డిక్లస్టర్ ఇన్చార్జ్ ,పవన్ కుమార్ , టీడీపీ నాయకులు మల్లి, మద్రిశివ,మద్రి రఘు,కమ్మసాలి నరసింహ, మాధవరం చాకలి రఘు, అంగన్వాడీ సూపర్వైజర్లు వీరా గోవిందమ్మ , సుమిత్రమ్మ , అంగన్వాడి కార్యకర్తలు కళ్యాణి టీడీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర భాగంగా రాఘవేంద్ర నగర్

# అంగన్వాడి సెంటర్ -3ను తనిఖీ...!!

పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

టిడిపి ఇన్చార్జి ఎన్ రాఘవేంద్ర రెడ్డి,

జనసేన పార్టీ ఇన్చార్జి వాల్మీకి బి లక్ష్మన్న










**మంత్రాలయం, జూన్,20,ప్రభ మనం,న్యూస్:** కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజవర్గం మంత్రాలయం మండలం మంత్రాలయం టౌన్ లో రాఘవేంద్ర నగర్ లో అంగన్వాడి సెంటర్ -3ను తనిఖీ చేసిన టిడిపి ఇన్చార్జియన్ రాఘవేంద్ర రెడ్డి, జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి బి లక్ష్మన్న. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందించాలని అంగన్వాడి సిబ్బందిని రాఘవేంద్ర రెడ్డి, వాల్మీకి బి లక్ష్మన్న ఆదేశించారు. అనంతరం ఇరువురు నేతలు ఎన్ రాఘవేంద్ర రెడ్డి, వాల్మీకి బి లక్ష్మన్న విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. పిల్లలతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్ర ఆవరణలోమొక్కను నాటారు.సెంటర్లో డ్రైనేజీ, మంచినీటి సమస్యలు ఉన్నాయని ప్రాజెక్ట్ అధికారి రాజేశ్వరి, సూపర్వైజర్లు సుమిత్ర, వీర గోవిందమ్మ, అంగన్వాడి టీచర్ ప్రమీలమ్మ నాయకుల దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన రాఘవేంద్ర రెడ్డి, వాల్మీకి బి లక్ష్మన్న వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పరిసరాల పరిశుభ్రత పై పిల్లలకు అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మేడం రాజేశ్వరి గారు, ఎంపీడీవో మేడం నూర్జహాన్ గారు అంగన్వాడీ టీచర్స్ బీవీ శ్వేత, ప్రమీలమ్మ, కళ్యాణి, భీమేశ్వరి,స్వప్న మరియు టిడిపి మంత్రాలయ పట్టణ అధ్యక్షుడు రాజులు, క్లస్టర్ ఇంచార్జ్ పవన్ కుమార్, టిడిపి సీనియర్ నాయకుడు అశోక్ రెడ్డి, ఎంపీటీసీ వెంకటేష్, బీసీ తిమ్మప్ప మొదలగు నాయకులు పాల్గొన్నారు.

## మహానంది దేవస్థానంలో అధికారుల పర్యవేక్షణ లోపం..!





**మహానంది, జూన్ 20, ప్రభ మనం న్యూస్:** చెట్టు విరిగిపడి నెల రోజులు గడుస్తున్నా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న దేవస్థానం అధికారులు. ప్రముఖ శైవ క్షేత్రం మహానంది పుణ్య క్షేత్రం పెద్ద నంది ఆవరణలో తొలకరి చినుకు ఆరంభంలో గాలి, వానకు నంది పక్కన చింత చెట్టు విరిగిపడి నెల రోజులు గడుస్తున్నా అధికారులు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం, పక్కనే ఉన్న శివుడి విగ్రహం పై కొమ్మలు పడి ఉండడం కూడా గమనించకుండా అధికారులు నిమ్మకు మీరెక్కినట్టు వ్యవహరించడంపై నంది చూడడానికి వచ్చిన భక్తులు చూసిన అనంతరం కాసేపు సేద తీరేందుకు ఎక్కడైనా కూర్చుందాం అనుకుంటే అక్కడ ఇలా చెట్లు పడి ఉండడంతో సేద తీరడానికి ఆస్కారం లేకపోవడంతో అధికారుల పనితీరుపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విరిగిపడిన చెట్టును తొలగించాలని భక్తులు కోరుతున్నారు.

## ఇంటింటా ఓటర్ల జాబితా పరిశీలన

బీఎల్వోలు, బీఎల్ఏలు కలిసి ఓటర్ల వివరాలపై ఆరా



**తుగ్గలి, జూన్ 20( ప్రభా మనం న్యూస్):** తుగ్గలిగ్రామంలో శనివారం ఓటర్ల జాబితా పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బూత్ స్థాయి అధికారులు (బీఎల్వోలు), బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏలు) గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించారు. ఇంటింటికి వెళ్లి ఓటర్ల పేర్లు, చిరునామాలు, వయస్సు వివరాలు, కొత్తగా ఓటు హక్కు పొందాల్సిన అర్హుల వివరాలను సేకరించారు. అలాగే ఓటర్ల జాబితాలో తప్పులు ఉంటే సరిచేసేందుకు, మృతి చెందిన వారి పేర్లు తొలగించేందుకు, కొత్త ఓటర్లను చేర్చేందుకు అవసరమైన వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎక్స్ ఎంపీటీసీ వల్ల వెంకటేష్ మాట్లాడుతూ... ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండేందుకు ఇంటింటి పరిశీలన ఎంతో ముఖ్యమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అదే సమయంలో అనర్హుల పేర్లు ఉంటే వాటిని గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ప్రజలు కూడా ఓటర్ల జాబితాను పరిశీలించి తమ వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో చూసుకోవాలని ఆయన సూచించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడికి ఉన్న విలువైన హక్కు అని, దాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఎల్వోలు, బీ ఎల్ ఏ లు బిజెపి మండల అధ్యక్షుడు టైలర్ లక్ష్మన్న వైసిపి బిఎల్ఏ బిఎల్ఏ లక్ష్మి స్వామి తదితరులు పాల్గొన్నారు

ప్రభ మనం TELUGU DAILY

ఆదివారం 21-06-2026

# క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు





**మంత్రాలయం,జూన్,20,ప్రభ మనం,న్యూస్:** టీడీపీ ఇన్‌చార్జి శ్రీ ఎన్.రాఘువేంద్ర రెడ్డి గారి ఆధ్వర్యంలో కౌతాళం మండలం కుంటానహాల్ గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన బదినేహాళ్ టీం కు నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ఎన్ రాజారెడ్డి గారు 30 వేల రూపాయలు బహుమతి అందజేశారు..అలాగే టోర్నమెంట్‌లో రన్నరప్‌గా నిలిచిన కుంటానహాల్ జట్టుకు సెకండ్ బహుమతిని మరియు ట్రోఫీలను కౌతాళం టీడీపీ మండల అధ్యక్షులు సురేష్ నాయుడు గారు మరియు ఎదీ గాాజ చైర్మన్ టిప్పు సుల్తాన్ గారు అందజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని మాట్లాడినారు..ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మారెప్ప, డైరెక్టర్ నరసింహులు,మాణిక్ భాష,కౌతాళం గిరి,జనసేన హాజీ,బీజేపీ నాగరాజు,ఆలంభాష,రోషన్, డీలర్ ఈనాయత్, ఐటీడీపి షబ్బీర్, మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**రూ.30,000 బహుమతి అందించిన టీడీపీ ఇన్‌చార్జి గారి తనయులు.**

# రైతులకు వరం

వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ అప్పా వేణుగోపాల్



**తుగ్గలి, జూన్ 20 ( ప్రభ మనం):** రైతుల అభివృద్ధికి అన్నదాత సుఖీభవ పథకం ఒక వరం లాంటిదని ఉప్పర్లపల్లె వ్యవసాయ పరస్పర సహకార సంఘం చైర్మన్ అప్పా వేణుగోపాల్ అన్నారు. శనివారం ఉప్పర్లపల్లె గ్రామ సచివాలయంలో అన్నదాత సుఖీభవ పథకం లబ్ధిదారులతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని టీవీ ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా అప్పా వేణుగోపాల్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కలుగుతుందని తెలిపారు. వ్యవసాయ రంగం అభివృద్ధికి ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు నీలా మనోహర్, సచివాలయ ఉద్యోగులు, రైతులు పాల్గొన్నారు.

### పెద్దకడబూరులో ఘనంగా

# రెవిన్యూ దినోత్సవ వేడుకలు

పదవీ విరమణ పొందిన వీఆర్వోలకు ఘనంగా సన్మానం

మండల తహసీల్దార్ వలీబాషా



**పెద్దకడబూరు జూన్ 20,ప్రభ మనం,న్యూస్:** రెవిన్యూ శాఖ ఉద్యోగుల సేవలు సమాజానికి ఆదర్శప్రాయమని, వారి కృషి ఎప్పటికీ మరువలేనిదని మండల తహసీల్దార్ వలిబాషా పేర్కొన్నారు. శనివారం పెద్దకడబూరులోని మండల తహసీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవిన్యూ శాఖలో విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ పొందిన వీఆర్వోలు రామలింగారెడ్డి, కరణం కృష్ణమూర్తి, లంకారెడ్డిలను శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. వారి సేవలను అధికారులు, సహోద్యోగులు ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. అనంతరం తహసీల్దార్ వలిబాషా మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలను చేరవేయడంలో రెవిన్యూ శాఖ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. భూ సమస్యల పరిష్కారం, ధ్రువపత్రాల జారీ, సంక్షేమ పథకాల అమలు వంటి అనేక బాధ్యతలను రెవిన్యూ సిబ్బంది సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులు తమ సేవా కాలంలో శాఖకు విశేష సేవలందించారని కొనియాడారు. రెవిన్యూ శాఖ అభివృద్ధికి తమవంతు కృషి కొనసాగించాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జెర్మియా, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు,ఏఎస్ఓ వెంకటేశ్వర్లు, వీఆర్వోలు, తలార్లు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిమ్మ చీకటిలో తాహసిల్దార్ కార్యాలయం



**బెల్లంకొండ జూన్ 20,ప్రభ మనం,న్యూస్:** మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం విద్యుత్ దీపాలు వెలుగక చిమ్మ చీకటిలో కనిపిస్తుంది.కార్యాలయ ఆవరణలో తగినంత వెలుతురు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా కార్యాలయం పక్కనే పోలీస్ స్టేషన్ ఉండటంతో రాత్రి వేళల్లో అటువైపు వెళ్ళేందుకు స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.ప్రజల రాకపోకలు అధికంగా ఉండే ఈ ప్రాంతంలో వీది దీపాలు కార్యాలయా లైట్లు సక్రమంగా వెలుగక పోవటం వల్ల భద్రతపరమైన సమస్యలు తలెత్తి అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులకు స్పందించి తాహసిల్దార్ కార్యాలయంలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి రాత్రి వేళలో తగిన వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పారిశుద్యం - పరిశుభ్రత మన అందరి భాద్యత

స్వర్ణాంధ్ర -- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ

కూటమీ ప్రభుత్వం అందించే ప్రతి వస్తువును విద్యార్థులకు అందించండి

రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమకాంత్ రెడ్డి

ఎంపీడీఓ ప్రభావతి దేవి

పాఠశాల విద్యార్థులకు అంగన్వాడి సెంటర్ పిల్లలకు నాణ్యత లేని భోజనాన్ని వడ్డిస్తే చర్యలు తప్పవు

**పెద్దకడబూరు జూన్ 20 ప్రభ మనం,న్యూస్:** కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పరిశుభ్రత, పారిశుద్ధ్యం,వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ మరియు ప్రజల భాగస్వామ్యాన్ని లక్ష్యంగా పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర -- స్వచ్ఛాంధ్ర (ాాాూాా) కార్యక్రమం నిరంతరం ముందుకు సాగుతోందని ఎంపీడీవో ప్రభావతి దేవి ఆధ్వర్యంలో టీడీపీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి స్వయంగా పాల్గొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రమైన పెద్దకడబూరులో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని ఎంపీడీఓ ప్రభావతి దేవి,టీడీపీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి,ఈఓ ఆర్డీ జయరాముడు,ఐ సి డి యాస్ సూపర్ వైజర్ అధికార సిబ్బంది సందర్శించారు.అక్కడ చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, వంటగది,బాత్రూమ్‌లు,పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత,పారిశుద్ధ్య నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం అంగన్వాడీ వంటగదిలో భోజన ఏర్పాట్లలో స్వయంగా పాల్గొని,అంగన్వాడీ సిబ్బందితో కలిసి చిన్నారులకు భోజనం వడ్డించి ఆప్యాయంగా తినిపించారు.అనంతరం విద్యార్థులు, అంగన్వాడీ సిబ్బంది,స్థానిక ప్రజలతో కలిసి పరిసరాల పరిశుభ్రత,పారిశుద్ధ్యం పట్ల సామాజిక బాధ్యతను పెంపొందించేలా పరిశుభ్రత ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ ఆరోగ్యకరమైన, సంపన్నమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని,పరిశుభ్రత,పారిశుద్ధ్యం, సామాజిక భాగస్వామ్యాన్ని ప్రభుత్వం చురుగ్గా ప్రోత్సహిస్తోందని తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించిన “స్వచ్ఛాంధ్ర -- ఆరోగ్యాంధ్ర -- ఐశ్వర్య ఆంధ్ర” లక్ష్యాన్ని సాకారం చేయడానికి ప్రజలందరినీ భాగస్వాములను చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో,టీడీపీ రాష్ట్ర బిసి సాధికార కమిటీ మెంబెర్ మల్లికార్జున,ఐసీడీఎస్ అధికారులు,మాధవి పంచాయతీ సెక్రటరీ,మంజునాథ్ అంగన్వాడీ టీచర్ లు,జయమ్మ,చిట్టెమ్మ,సుకన్య,అయ్యమ్మ, ఆదిలక్ష్మి, వెంకటలక్ష్మి, తెరసమ్మ ,నారాయణ,కూటమి నాయకులు చిన్నరులు ఆయలు,తదితరులు పాల్గొన్నారు.



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం



పౌష్టికాహారాన్ని పిల్లలకు సక్రమంగా అందించండి



పాఠశాలలో స్వయంగా మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించిన నరవ

# అన్నదాత సుఖీభవ కార్యక్రమం

## కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి ఇన్చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి, జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి బి లక్ష్మన్న, బిజెపి ఇన్చార్జ్ ఎన్ విష్ణువర్ధన్ రెడ్డి.






**కోసిగి,జూన్,20,ప్రభ మనం,న్యూస్:** కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం కోసిగి మండలం కోసిగి టౌన్ లో అన్నదాత సుఖీభవ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ ఎన్ రాఘువేంద్ర రెడ్డి, మంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి బి లక్ష్మన్న, బిజెపి పార్టీ ఇన్చార్జ్ ఎన్ విష్ణువర్ధన్ రెడ్డి హాజరై ప్రసంగించారు. జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి బి లక్ష్మన్న మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి టిడిపి జనసేన బిజెపి ప్రభుత్వం కేంద్రంలోనూ రాష్ట్రంలోని ఉంది కనుక ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి దిశలో పరుగులు తీస్తోందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులునారా చంద్రబాబు నాయుడు గారు,రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ కే పవన్ కళ్యాణ్ గారు, దేశ ప్రధానిశ్రీ నరేంద్ర మోడీ గారి ఆధ్వర్యంలో అన్ని సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తూ ఈరోజు రైతుల ఖాతాల్లోకి 27 కోట్ల 44 లక్షల రూపాయలు విడుదల చేయడం జరిగిందని ఉన్నారు. టిడిపి ఇన్చార్జ్ రాఘువేంద్ర రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వి వ రి స్ తూ తెలుగుదేశం పార్టీ రైతుల పక్షపాతి పార్టీ అని రైతులకు అన్ని విధాలుగా సహాయ,సహకారాలు అందిస్తామని తెలిపారు. మంత్రాలయం నియోజకవర్గం అభివృద్ధి పరుస్తాననిఅన్నారు. కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో ఎన్డీఏ కూటమి జెండా ఎగరవేయాలని, రాబోయే 2029 ఎన్నికలలో కూడారాఘువేంద్ర రెడ్డి గారిని ఎమ్మెల్యేగా గెలిపించాలనిపిలుపునిచ్చారు. ఈ సభ కార్యక్రమానికి అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రసాద్ గారు సభ అధ్యక్షులుగా ఉన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి కోసిగి మండలం అధ్యక్షులు పల్లిపాడు రాంరెడ్డి, పెద్ద కడూరు మండల అధ్యక్షులు మల్లికార్జున, మంత్రాలయం మండల అధ్యక్షులుగోపాల్ రెడ్డి,జనసేన పార్టీ కోసిగి మండల అధ్యక్షులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జ వీరారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ నర్సిరెడ్డి, టిడిపి సీనియర్ నాయకుడు ముత్తిరెడ్డి, కోసిగయ్య,నాడిగిన అయ్యన్న, జక్కినేని వెంకటేశ్వర్లు, రామకృష్ణ, మంత్రాలయం మండలం టిడిపి నాయకులు చావడి వెంకటేశ్వర్లు మరియు అఫీషియల్స్అగ్రికల్చర్ ఆఫీసర్స్,తాసిల్దార్ గారు,ఎండిఓ గారు,పోలీస్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో టిడిపి,జనసేన పార్టీ, బిజెపిపార్టీ ముఖ్య నాయకులుకార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముస్తాబు అవుతున్న పీర్ల దేవుళ్ళ ఆలయాలు....!!



విద్యుద్దీకరణ,అలంకరణతో రంగురంగుల విద్యుద్దీపాలు, పూలతో అందంగా అలంకరిస్తున్న దృశ్యం

**పెద్దకడుబూరు, జూన్,20,ప్రభ మనం న్యూస్:** మండల పరిధిలోని కంబలదిన్నే, కల్లుకుంట,నౌలేకల్, హులికన్వీ, చిన్న తుంబలం,జాలవాడి, మేఘడోన గ్రామలలో మొహరం (పీర్ల పండుగ) సందర్భంగా ముస్లింలు పవిత్రంగా భావించే ఆషూర్‌ఖానాలు (పీర్ల మసీదులు / ఆలయాలు) సర్వాంగ సుందరంగా ముస్తాబు అవుతున్నాయి.ఇమామ్ కాసిమ్,హుస్సేన్,హుసేన్ తాత అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ ఈ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు. విద్యుద్దీకరణ, అలంకరణ: ఆషూర్‌ఖానాలను రంగురంగుల విద్యుద్దీపాలు, పూలతో అందంగా అలంకరిస్తున్నారు. మజిలీస్‌లు, మత ప్రబోధాలు: మొహరం ప్రత్యేక ప్రార్థనలు, మసీదుల్లో మత బోధకులు కర్బలా చరిత్రను, ఇమామ్ హుస్సేన్ త్యాగాలను భక్తులకు వివరిస్తున్నారు పీర్లను ఊరేగింపు పీర్లను ప్రత్యేకంగా శుభ్రపరిచి, గంధం పూసి, అత్యంత వైభవంగా ఊరేగించడానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల సందడి,ఈ వేడుకల్లో హిందూ, ముస్లిం అనే తేడా లేకుండా అన్ని మతాల ప్రజలు పాల్గొని మొక్కుబడులు చెల్లించుకోవడం ఆనవాయితీ

Office adress....EDITED & PUBLISHED AND OWNED BY.EDITOR : V.LINGAMURTHY. PUBLISHED AT : VSAR PUBLICATION VSAR PUBLICATIONS91/4-31-3-1B, BALAJINAGAR, KURNOOL, ANDHRA PRADESH - 518006CONTACT NO :9000367833.RNI,APTEL/26/A 3829,E-MAIL.ID prabhamanam@gmail.com